పోలియో రహిత సమాజమే లక్ష్యం

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక
- వాడవాడలా పల్స్ పోలియో కార్యక్రమం
- బంజారాహిల్స్‌లో ప్రారంభించిన జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

ఖైరతాబాద్ /జూబ్లీహిల్స్ /రాజేంద్రనగర్ జోన్ బృందాలు, ఫిబ్రవరి 3: పోలియో రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి పౌరుడు శక్తివంచనలేకుండా చిన్నారుల తల్లితండ్రులకు అవగాహన కల్పించి పోలియో చుక్కలను వేయించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. మణికొండ మున్సిపాలిటీ ఆరోగ్యకేంద్రంలో ఆదివారం పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. పోలియో రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ప్రజల్లో అవగాహన పెంచేందుకు చేయూతనందించాలని సూచించారు. ఊరు, వాడా కచ్చితంగా పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని 0-5 వయస్సు కలిగిన చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలని కోరారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్యశాఖ పటిష్టమైన ఏర్పాట్లను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఉప వైద్యాశాఖ అధికారి సృజన, వైద్యాధికారులు రాకేశ్, వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

శంషాబాద్ మున్సిపాలిటీలోని 18వ వార్డులో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి

బంజారాహిల్స్: ఎన్‌బీటీనగర్ బస్తీ దవాఖానలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

మణికొండ: మణికొండ మున్సిపాలిటీ ఆరోగ్యకేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న జిల్లా కలెక్టర్ శశాంక, ఆరోగ్యశాఖ అధికారులు

బంగారు భవితకు రెండు చుక్కలు

ఖైరతాబాద్ నియోజకవర్గంలో పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం వాడవాడలా నిర్వహించారు. బంజారాహిల్స్ డివిజన్‌లోని ఎన్‌బీటీనగర్ బస్తీ దవాఖానాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.. పోలియో మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ ఐదేండ్ల లోపు పిల్లలకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డా.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

అదే విధంగా జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో వాడవాడలా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్లు, అధికారులు, సర్పంచ్‌లు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పలు సంక్షేమ పంఘాల నాయకులు ఐదేండ్ల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు.

బంజారాహిల్స్: వెంకటేశ్వరకాలనీ దూద్‌ఖానా బస్తీలో చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ డివిజన్ భగత్‌సింగ్ కాలనీలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్

ఖైరతాబాద్: సోమాజిగూడ డివిజన్‌లో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ సంగీత యాదవ్

హిమాయత్‌నగర్: విఠల్‌వాడిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న రామన్‌గౌడ్. చిత్రంలో అంగన్‌వాడీ టీచర్ నీరజ

ఎర్రగడ్డ: ప్రభాత్‌నగర్ సమీపంలోని గుడిసెల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ సుభాన్



జూబ్లీహిల్స్: జవహర్‌నగర్ బస్తీ దవాఖానలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ దేవీప్య విజయ్



బండ్లగూడ: బండ్లగూడలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



జూబ్లీహిల్స్: యూసుఫ్‌గూడ జీహెచ్ఎంసీ కార్యాలయంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న డీసీ సేవా ఇస్లావత్

జూబ్లీహిల్స్: శ్రీరాంనగర్ పీహెచ్‌నీలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఏఎంఓహెచ్ డాక్టర్ రవి

జూబ్లీహిల్స్: యూసుఫ్‌గూడ పోలీస్ బెటాలియన్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న వైద్య సిబ్బంది

పద్మశాలిపురంలో శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ తదితరులు

దైవ చింతనతోనే ప్రశాంతత

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 3: దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. ఆదివారం పద్మశాలిపురం కేధారేశ్వర ఆలయంలో శివపార్వతుల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. పూజల్లో బీఆర్ఎస్ నాయకులు కాశీగారి యాదగిరి, సీతారాం, మైపాల్, ఎంజాల మహేశ్‌రాజ్, ముంగపాటి వెంకటేశ్వర్లు, గట్టయ్య, భూపతి రెడ్డి, దొంత రాజు, రాధాకృష్ణ, కొంపల్లి జగదీశ్, నారాయణ, శేఖర్, పోచయ్య, బుగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న స్వామి కల్యాణంలో ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్

మణికొండ, మార్చి 3: మల్లన్న స్వామి నామస్మరణతో మణికొండ మున్సిపాలిటీ ఆదివారం మారుమోగింది. మణికొండలో మల్లన్న స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిల్ రామకృష్ణారెడ్డి, కావ్యశ్రీ రామ్, మాజీ ఎంపీపీ మల్లేశ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా కల్యాణం

ఎర్రగడ్డ, మార్చి 3: బోరబండ డివిజన్ సైట్-2 కాలనీలోని మల్లన్న స్వామి జాతరలో భాగంగా రెండో రోజు ఆదివారం స్వామి వారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అన్నదానం సాయంత్రం 7 గంటల వరకు పెద్ద పట్నం, గొలుసు తెంపుట, అగ్ని గుండాలు, బోనాలు సమర్పన కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ మానుక మహేశ్‌యాదవ్, వైస్ చైర్మన్ శివన్నయాదవ్, అధ్యక్షుడు సలేంద్రి అంజనేయులు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల శంకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తిరాజు వీరేశ్‌యాదవ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సోమవారం నాగవెళ్లి కార్యక్రమంతో జాతర ముగుస్తుందని మహేశ్‌యాదవ్ పేర్కొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు..

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్లు, బస్‌స్టాండ్లలో క్యాంప్‌లు

జూబ్లీహిల్స్, మార్చి 3: చిన్నారుల నిండు జీవితానికి పోలియో చుక్కలు వేయించాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ మామిడి భీమ్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు శనివారం అర్ధరాత్రి నగరంలోని రైల్వే స్టేషన్లు, బస్‌స్టాండ్‌లలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిబిరాలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ జె.వెంకటితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్, నాంపల్లి రైల్వే స్టేషన్‌లతో పాటు ఎంజీబీఎస్ బస్‌స్టాప్‌లో డీఐఓ డాక్టర్ శ్రీకళ, హైదరాబాద్ జిల్లా శాఖ బ్లడ్ సెంటర్ కన్వీనర్ డాక్టర్ బి.విజయభాస్కర్ గౌడ్‌తో కలిసి ప్రయాణికుల పిల్లలకు పోలియో చుక్కలు వేసి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ హైదరాబాద్ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు వీరమణి, వినయ్‌కిషోర్, వలంటీర్లు లక్ష్మీ పార్వతి, శిల్పారెడ్డి, హరిప్రియ, ధర్మతేజ, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వివాదాలు పరిష్కరించుకోవాలి..

జూబ్లీహిల్స్, మార్చి 3: ఆస్తిపన్ను వివాదాలను పరిష్కరించుకోవాలని యూసుఫ్‌గూడ డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ తెలిపారు. మార్చి మాసంలో ప్రతి ఆదివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 'ఆస్తిపన్ను పరిష్కార వేదిక'లో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఆదివారం జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ కార్యాలయంలో ఆస్తిపన్ను పరిష్కార వేదిక నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ కమల్, ఇన్‌చార్జి ఏఎంసీ బాల్‌రాజ్, యూసీడీ పీఓ వెంకట కిషన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్తిపన్ను పరిష్కార వేదికలో ఐదు ఫిర్యాదులు

బండ్లగూడ, మార్చి 3: ఆస్తిపన్ను చెల్లింపుల్లో ఎలాంటి సందేహాలు ఉన్నా.. తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ సర్కిల్ ఉప కమిషనర్ రవికుమార్ తెలిపారు. ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన పరిష్కార వేదికలో 5 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. 2023-2024 ఆర్థిక సంవత్సరం ముగింపు సమయం దగ్గర పడుతుండటంతో ఆస్తిపన్ను చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. మార్చి నెలలో ప్రతి ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జీహెచ్ంఎసీ కార్యాలయంలో ఆస్తిపన్ను పరిష్కార వేదికలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మణికొండ, మార్చి 3: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వీఆర్‌ఫర్ సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ అందె లక్ష్మణ్‌రావు, కోశాధికారి దిలీప్ కక్కడ్ తెలిపారు. అల్కాపూర్ టైన్‌షిప్ 16వ రోడ్ నేతాజీ పార్కులో ఆదివారం వీఆర్‌ఫర్ సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మధుమేహం, రక్త పరీక్షలు, బీపీ, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఆలస్యం నవీన్‌కుమార్, మెడిక్రూర్ ట్రస్ట్ డయగ్నొస్టిక్ మేనేజింగ్ డైరెక్టర్ హుస్సేన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తడారిన నార్సింగి

- వేసవికి ముందే ప్రజలకు తాగునీటి కష్టాలు
- పట్టించుకోని జలమండలిశాఖ యంత్రాంగం
- పదిరోజులుగా నీరురాక ప్రజల అవస్థలు
- పత్తాలేని మున్సిపల్ అధికారులు
- ఆందోళనకు సిద్ధమవుతున్న 7,8వ వార్డు ప్రజలు

నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయం

మణికొండ, మార్చి 3: తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక బడ్జెట్ కలిగిన ఆ మున్సిపాలిటీలో అప్పుడే వేసవి మొదటి నెలలోనే తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. అధికార యంత్రాంగం ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. పదిరోజులుగా తాగునీటి సరఫరాను నిలిపేసి మీనమేషాలను జలమండలిశాఖ అధికారులు లెక్కిస్తుండటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన వార్డు కౌన్సిలర్ పత్తాలేకుండా పోయారంటూ వార్డుల ప్రజలు మండిపడుతున్న వైనం ఇది. పూర్తి వివరాల్లోకి వెళితే.. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 7, 8వ వార్డుల్లో పదిరోజులుగా తాగునీటి సరఫరాను జలమండలిశాఖ అధికారులు నిలిపేశారు. కారణమేమిటని ప్రశ్నిస్తే నీళ్లులేవంటూ చేతులెత్తేస్తున్నారు. లేదంటే పైపులైన్ల మరమ్మతుల కారణంగానే ఇవ్వడం లేదంటూ అధికారులు అంటున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధి మాత్రం గెలిచిన నాటి నుంచి నేటి వరకు వార్డులో పర్యటించిన దాఖలాలు లేవని ప్రజలు అంటున్నారు. దీంతో దిక్కుతోచని స్థితిలో ఆ వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సమస్యలను పరిష్కరించాలంటూ ఇటీవల జలమండలిశాఖ అధికారులను కలిసి విన్నవిస్తే ఆ శాఖ అధికారులు నీళ్లే లేవంటూ నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారంటూ ప్రజలు ఆవేదన వ్యక్తపర్చుతున్నారు.

పదిరోజులుగా చుక్కనీరు వస్తే ఒట్టు..

గడిచిన పదిరోజులుగా నార్సింగి మున్సిపాలిటీ 7, 8వ వార్డుల్లో తాగునీరు రాకపోవడంతో స్థానిక ప్రజలు ఆగచాట్లు పడుతున్నారు. నీళ్లు లేక చాలా మంది తాగునీటిని కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని అంటున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా తాగునీటి కష్టాలు వచ్చిపడ్డాయని, వేసవికాలం వస్తుందని తెలిసినా జలమండలిశాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతోనే సమస్యలు ఇలా మొదలయ్యాయని 8వ వార్డులో నివాసముంటున్న అఫ్రోజ్ అనే యువకుడు ఆరోపించారు. పదిరోజులుగా నీరు లేకపోవడంతో ప్రైవేటు వాటర్ ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేసుకోవాల్సి వస్తుందని ప్రజలు అంటున్నారు. మున్సిపల్ అధికారులు ఈ ప్రాంతంలో పర్యటించి సమస్యలను పట్టించుకోవాల్సిన అధికారులు కన్నెత్తి చూడటం లేదని 7,8 వార్డుల ప్రజలు మండిపడుతున్నారు. ప్రజాప్రతినిధులైతే కనీసం వార్డు పరిధిలోని ప్రజలు సమస్యలను గాలికొదిలేశారని వాపోతున్నారు.

జలమండలి అధికారులు చేతులెత్తేశారు

గడిచిన తొమ్మిదిన్నరేండ్ల కాలంలో ఒక్కరోజు కూడా తాగునీటి సమస్యలు వచ్చిన దాఖలాలు లేవు. కాంగ్రెస్ సర్కారు అధికారం చేపట్టిన మూడు మాసాల్లోనే ప్రజలు తాగునీటి కష్టాలను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వేసవికాలం ప్రారంభమై నెలరోజులు కావస్తుండగానే నార్సింగి మున్సిపాలిటీలో తాగునీటి సమస్యలు ఉత్పన్నమయ్యాయి. తాగునీటి సరఫరా అందడం లేదని జలమండలిశాఖ అధికారులను కలిసి సమస్యను విన్నవిస్తే తాము చేసేదేమీ లేదంటూ వంకర సమాధానాలు ఇస్తున్నారు. పదిరోజులుగా ప్రజలు తాగునీరు లేక అవస్థలు పడుతున్నారంటే మేనేజర్, డీఈలు చేతులెత్తేశారు. ప్రజాసమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకునీరేత్తినట్లుగా స్పందించడం సరికాదు. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

– పత్తి ప్రవీణ్‌కుమార్, 8వ వార్డు కౌన్సిలర్

మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరిన ఖానాపూర్ గ్రామానికి చెందిన యువకులు

బీజేపీలో చేరిన ఖానాపూర్ యువత

మణికొండ, ఫిబ్రవరి 3: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు యువత ముందుకు రావాలని మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన వందమంది యువకులు ఆదివారం పార్టీ ఇన్‌చార్జి తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు భిక్షపతియాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బీజేపీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

మోదీ ప్రభుత్వాన్ని ఓడించాలి..

హిమాయత్‌నగర్, మార్చి 3: పదేండ్లుగా ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ.. నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్న మోదీ ప్రభుత్వాన్ని ఓడించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేట్ పెట్టుబడులకు కేంద్రం తెరలేపడంతో కార్మికులు దోపిడీకి గురవుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, నాయకులు పి.ప్రేంపావని, రత్నాకర్, యేసురత్నం, పల్లా దేవేందర్‌రెడ్డి, కరుణకుమారి, నరసింహారావు, ఎస్.విలాస్, ఓరుగంటి యాదయ్య, ఇమ్రాన్ పాల్గొన్నారు.

మనం సైతం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కాదంబరి కిరణ్‌కుమార్‌కు రోటరీ క్లబ్ ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డును బహూకరిస్తున్న ప్రభుత్వ కార్యదర్శి బుర్రా వెంకటేశం

'మనం సైతం' కాదంబరి కిరణ్‌కుమార్‌కు రోటరీ క్లబ్ అవార్డు

బంజారాహిల్స్, మార్చి 3: మనం సైతం ఫౌండేషన్ ద్వారా పదేండ్లుగా పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న సినీ నటుడు కాదంబరి కిరణ్‌కుమార్‌కు రోటరీ క్లబ్ ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డు అందజేశారు. ఫిలింనగర్‌లోని ఎఫ్ఎన్‌సీసీలో ఆదివారం ఏర్పాటు చేసిన రోటరీ క్లబ్ ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానోత్సవంలో తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి బుర్రా వెంకటేశం పాల్గొని మనం సైతం ఫౌండర్ కాదంబరి కిరణ్‌కుమార్‌కు అవార్డు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ హైదరాబాద్ ఈస్ట్ నిర్వాహకులు సీవీ.సుబ్బారావు, సురేశ్‌రెడ్డి, టీఎన్ఎమ్.చౌదరి తదితరులు పాల్గొన్నారు.

చురుకుగా రోడ్లకు ప్యాచ్‌వర్క్ పనులు..

జూబ్లీహిల్స్, మార్చి 3: దెబ్బతిన్న రహదారులకు జీహెచ్ఎంసీ అధికారులు చురుకుగా మరమ్మతు పనులు చేపడుతున్నారు. గుంతల రోడ్లతో ప్రజలకు.. వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా రోడ్లకు ప్యాచ్‌వర్క్ పనులు చేపడుతున్నారు. యూసుఫ్‌గూడ సర్కిల్‌లో వర్షాలతో గుంతలు పడ్డ రోడ్లకు.. వాటర్, సివరేజీ లైన్ల మరమ్మతు పనుల్లో దెబ్బతిన్న రోడ్లకు బీటీ, సీసీ ప్యాచ్‌వర్క్ పనులు చేపడుతున్నారు. యూసుఫ్‌గూడ డివిజన్ ఇంజినీర్స్ కాలనీలో న్యాక్ ఏఈ వెంకటేశ్ సిబ్బందితో కలిసి రోడ్లకు ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టారు. గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతు పనులు చేపడుతున్నామని ఈఈ రాజ్‌కుమార్ తెలిపారు.